తల్లావజ్ఝల పతంజలి శాస్త్రి




ఇడ్లీలు వేడిగా ఁ న్నాయి. అయిదో
బిళ్లకూ మింగి అన్నాను.
"చెట్నీ కొంచెం పుల్లగా ఉంది."
"అయిదూ తి న్నకా? ఇప్పటికేనా
తెలిసింది.... అన్నీ వాళ అయిపోతా
యంటారా?"
"ఈ విధంత సరి పోతాయి.
బకాసురుడి తాలూకను ఉన్నావా?"
"అబ్బ,ఇడ్లీలుగాడ డీ. మన కృష్ణ
మూర్తిగారు...."
ఒక క్షణం ఆ పోయాను. ఇంక
తినాలనిపించలేదు.
"వ్వ..హూ.. .. బహుశా
మధ్యాహ్నానికి అన్నీ యిపోతాయి."
"రాత్రి కల్లో రా అయనేనండీ.
ఆ ఒక్కటే తినెయ్యం ."
"ఒద్దు, తినా ని లేదు. అసలు
ఆయన పోతారనే ఆల వనే రాలేదు. ఇంక
వెయ్యకు."
"ఎంత అ న్యాయం! రేపు
సావిత్రిగారొస్తే ఎలా చ డాలో అర్థంకావడం
లేదు. కూతుర్లా చూ కునేది."
"నిజమే. ఏం ప్పి ఓదార్చగలం".
"ఆ కష్టాన్ని ఎవరూ తీర్చలేరు.
కొడుకైనా కూతురైనా నాలుగు రోజుల్లో
మర్చిపోతారు. ఆవిడికి జీవితాంతం తప్పదు.
ఆయనకేం అదృష్టవం డు."

"నాన్‌సెన్స్, పోయినవాడు
అదృష్టవంతుడెలా అవుతాడు. ఇట్స్ ఆల్
రబిష్. కాఫీ ఇవ్వు."
కృష్ణమూర్తిగారు పోయారని నిన్న
సాయంకాలం టెలిగ్రాం వచ్చింది.
శాఖపట్నం నుంచి టెలిగ్రాం అనగానే
నిజానికి నాకు భయం వేసింది. "ఫాదర్
ఎక్స్‌పైర్డ్" యాభైనాలుగు సంవత్సరాల
జీవితాన్ని రెండు పదాల్లో కుదించాడు శేఖరం,
రెండోవాడు. పెద్దవాడు మద్రాసులో
ఉంటున్నాడు.
"తీసుకోండి."
"శ్రీధరం వచ్చి ఉంటాడు.
చిన్నతనంలోనే అన్నీ తండ్రికి తనే
చెయ్యాలి."
"వ్వ, ఏవిటో."
"ఊ.... ఇలా ఉందేం?"

"ఉదయం సీసా చూస్తే ఖాళీ
అయిపోయింది. ప్రస్తుతానికి ఏదో చిన్న
పాకెట్ తెప్పించాను. మీరు కాలేజీ నుంచొస్తూ
తీసుకురండి. ఒక్కపూట ఆగలేరు."
"ఏదో ఒకటి గొంతులో పోసుకోడానికి
ఇదేవన్నా అదా?"
"సిగ్గీనా లేదు."
"సరే, వస్తాను. వచ్చేటప్పుడు
ఇంకేవేనా కావాలా?"

"ఒద్దులెండి-మీ ఎత్తు నాకు
తెలుసు."
"ఊ, ఓకే, ఆవిణ్ని తలుచుకుని
బాధపడుతూ కూచోకు. ఏం చెయ్యగలం
తలుపేసుకో."
బాబాయిగారి స్నేహితుడు
కృష్ణమూర్తిగారు. నేనిక్కడికి బదిలీ అయి
రావడం వల్ల ఇద్దరికీ పరిచయం అయింది
నిజానికి ఊళ్లో దిగ్గానే తల దాచుకోడాని
ముందు ఇంట్లో ఉండమని తరవాత ఇల్లు
స్వయంగా వెతికి పెట్టేరాయన. ఖారీకాయం
కొంచెం నల్లగా, ఎప్పుడూ తెల్లగా
నవ్వుతూండేవారాయన.రెండుమూడు పె
గాజు పళ్లేలూ, చిన్నవి రెండు కప్పులు
పగిలినట్టుగా ఉండేది ఆయన నవ్వితే. నవ్వు
నాభి ప్రాంతాల్లో అలలుగా బయలుదేరి
ముఖంలోంచి విజృంభించేది. ఎవరేనా ఒ
నిముషం ఓపికపట్టి గేటు దగ్గిర నిలబడి
ఆయన ఇంట్లో ఉన్నారో లేదో సులభం
తెలిసిపోతుంది. ("నవ్వకండి బాబు
ఫొటోలు ఊడి పడుతున్నాయి.")
బాబాయిగారు సన్నగా పొడు
ఉంటారు. ఈయన కుంచంలా ఉండేవార
వాళ్ల స్నేహం నాకూ వ్యాపించిం
కృష్ణమూర్తిగారు వయస్సులో నాకంటే పె
కానీ మా ఇద్దరి ఆత్మీయతా ఆ భేదా
ఎప్పుడూ గుర్తు చెయ్యలేదు.



"మీరు లావు తగ్గ )." అనేవాణ్ని.

"ఎందుకు నాయ ?"

"మంచిది గాదు వక."

"బ్రదర్, భో యం కంటే మహా భాగ్యం లేదు. మెలకువగా ఉన్నప్పుడల్లా ఆ పనే చెయ్యడం నాకిష్టం."

"ఊరుకోండి. ఎ నా ఏంటే దిష్టి కూడాను." ఆకులు త సుస్తూ అనేది సావిత్రిగారు.

"గాడిద గుడ్డు. అదిగాదయ్యా, భోజనం బల్ల దగ్గిర్నుం లేవ బుద్ధి పుట్టదయ్యా."

"అదృష్టవంతులు సార్."

"అల్లుడూ, మాడ . శుభ్రంగా తిను. అదే నా సందేశం."

కృష్ణమూర్తిగారు న న్న తాతగారు, నాన్నగారు అని తప్పు అ వరసల్లోనూ పిలిచేవారు. ఆవిడ ఎప్పుడూ చీవాట్లు పెడుతూండేది. ("రా బ్రద ర్ రా. కొంచెం కాఫీ పట్టావే అల్లుడికి.") ంత శరీరంతో నాకంటే వేగంగా నడిచి, నా ంటే చలాకీగా ఉండేవారు. మా ఆవిడకి వం టింట్లో కూచుని పాకశాస్త్ర రహస్యాలు బో ధిస్తూండేవారు. ("తల్లి, నా స్లొగనొకటే, లి ఫర్ ది నెక్స్ట్ మీల్")

వరసగా రెండు గ్లాసులు చెప్పి మంచినీళ్లు తాగి కూచుండిపోయాను. భూషణం ఎదుటి కుర్చీలో కూచుంటూ అడిగేడు.

"అలా ఉన్నావేంటి?"

"నీరసం. రెండు క్లాసులు, అదీగాక...."

"ఏదిగాక? ఓ సిగరెట్టు కాల్చు ముందు."

"మా కృష్ణమూర్తిగారు నిన్న పోయారు."

"వ్వాట్!! ఆయన పోడవేంటి గురూ, దారుణం."

"ఏం చేస్తాం, వ్చ్. ఏడుపొచ్చేసింది."

"అవును, ఎప్పుడూ హాయిగా నవ్వుతూ ఉండేవాడు. ఎన్నేళ్లుంటాయి?"

"ఎంత, యాభై నాలుగో అయిదో."

"ఛీ,ఛీ, ఈ రోజుల్లో అరవై అన్నా చిన్న వయసే. ట్రబులేటి?"

"అసలొకటీ, ముంచింది మరోటీ- గుండెపోటు."

"ఎక్కడ పోయారు?"

"విశాఖపట్నం. కూతురి దగ్గిర. రేపు జూన్ తరవాత వాలెంటరీగా రిటైరయి అక్కడికే వెళ్లిపోదామనుకున్నారు. ఇలా జరిగింది."

"వాలెంట్రీగా అంటే, ఎంత సర్వీసుంది?"

"వాళ్లకి అరవైగదా."

"సెంట్రలా?"

"అందుకే అరవై."

"అదృష్టవంతులు. అవును, చాలా సర్వీసుంది వాలెంట్రీ ఎలా కుదురుతుంది?"

"ఏం?"

"ఏవేటి? సర్వీసింకా మూడే ళ్లుండనగా వాలెంట్రీ."

"అదేంలేదే. ఆయన...."

"బలేవోడివే. కచ్చితంగా మూడేళ్లు ముందవాలి. ఎప్పుడంటే అప్పుడే అనుకున్నావా?"

"ఏమో మరి."

"గేరంటీ-ఇదో, ఆచార్యుల్లమాట."

"ఆ-సిగరెట్లులేవు బాబూ."

"అబ్బ అదిగాదు మాటంటే."

"ఊ. చెప్పు."

"ఇప్పుడూ, సెంట్రల్లో వాలెంట్రీ రిటైర్మెంటు ఎప్పుడూ?"

"నీకెందుకోయి."

"అదిగాదు మాస్టారూ. కృష్ణ మూర్తిగారు తెలుసుగదూ, అప్పుడప్పుడు ఇద్దరం ఒచ్చేవాళ్లం. ఆయనపోయారు. దాని గురించి."

"అరెరే. ఎప్పుడయ్యా? మంచి సరదాగా ఉండేవారుగదూ."

"చాలా. నిన్న, వైజాగులో."

"పావం. వయసు ఎంత ఉంటుంది?"

"ఆయనకి యాభై అయిదేసుకోండి. మనోడు అప్పుడే వాలెంట్రీగా రిటైర వ్వాచ్చుంటాడు. సెంట్రల్లో మూడేళ్లు ముందుగాని కుదరదు. అంతేగా!"

"అంతే. అందుకేనా పిలిచేవు?"

"అదీ. చూశావా! అయితేఓటి. ఒక కొడుక్కి ఉద్యోగం ఇస్తారనుకుంటా."


"ఇస్తారు. ఇంతకీ, ఎలా పోయారయ్యా? సుస్తీ చేసిందా?"

"వ్చ్. లేదుసార్, కూతుర్ని చూడ్డానికివెళ్లి నాలుగు రోజులు జ్వరపడ్డారు. అంతే."

"వ్చ్. చావు ఎలా ఒస్తుందో తల్చుకుంటే ఆశ్చర్యంగా ఉంటుంది. మా తోడల్లుడు రామానుజం పోయాడు గుర్తుందా?"

"క్రితం ఏడాది?"

"ఆ. అతగాడూ అంతే. మంచి కాయబారు శరీరం. వక్క పలుకు కూడా వేసుకునేవాడు కాదు. రెండే లంఖణాలు చేశాడయ్యా భూషణం. మూడో రోజు ఉదయం హాయిగా కాఫీ తాగి అలా కుర్చీలో




వాలేదంతే."

"హంసెగిరి పోయింది. అంతే. ఆచారీ, మా పెద్దన్న మాటేం? సుబ్బరంగా ఊళ్లో పొలం వెళ్లి ఇంటికొచ్చి స్నానం గట్రా చేసి నీరసంగా ఉండే అన్నాడంట. అంతే. వొదిన ఏంటండీ అనే లోపల ఎళ్లేపోయాడు-క్లాసుగానుందా?"

"ఇంక లేదు. మధ్యాహ్నం."

"లాస్టవరుందయ్యా బాబూ, నీకూ?"

"లేదు. ఇంకేవిటి ఆచార్లుగారూ?"

"ఏవుందయ్యా, యల్లయిసీలోను గురించి తిరుగుతున్నాను."

"అవును గురూ, కృష్ణమూర్తిగారు యల్లయిసీ చేశాడా? ఉన్నవాడేనా?"

"ఆ. చేశాడు. బెంగేంలేదు."

"అదృష్టవంతుడు, లోనేటి ఆచారీ?"

"కొంప గురించి పునాది వేశాను. మన పని అయిపోయింది. ఇదో, ఎందుకయ్యా నువ్వు అలోనా ఇప్పించవు."

"వార్నీ. అసలడిగేవా?"

"అవునూ. ఆయన ఇంట్లో పోయూరా, ఆస్పత్రా?"

"ఇంట్లోనే అనుకుంటా."

"సొంతిల్లేనా, అద్దా?"

"అద్దిల్లే."

"అయితే ఇబ్బందే. చావంటే అందరికే భయవే."

"అందుకే అప్పు ఇయ్యి. ఇల్లు కట్టుకుంటాను."

"ఎంతవరకూ వచ్చింది సార్!"

"చెప్పేగా, పునాది వేశాను. కాళ్లు బారజాపేను. ఏం భూషణం? డబ్బు."

"ఇద్దాం లేవయ్యా. నువ్వే నయం. సొంతిల్లేసుకుంటున్నావు."

"రేవుపోతే ఇబ్బంది లేకుండా నయ్యా. పావం ఆయన చూడు."

"అంటే, ఇల్లుగలాయన చాలా మంచివాడని చెప్తాండేవారండి."

"ఏదేనా కష్టం ఒచ్చే వరకూ అందరూ మంచే. అవునూ, ఇల్లు కట్టే ప్రయత్నం చేస్తున్నావా?"

"లేదుసార్, స్థలం కొన్నాను. మీరు కానివ్వండి. తరవాత నాకూ కట్టిపెట్టండి."

"అద్గది. ఎంతలే. ఇంకో నాలుగు నెలల్లో గృహప్రవేశం. ఏటయ్యా?"

"ముందు గోడలు లేవడానికి డబ్బేది భూషణం? నువ్వా ఏర్పాటు చెయ్యి."

"సరే అన్నాగా. బెల్లయింది. ఒస్తా గురూ. బెంగవడిపోకు మరి." ఆచార్లు సిగరెట్టు వెలిగించాడు. జేబులోంచి చిన్న పుస్తకం తీసి లెక్కలు చూస్తూ అన్నాడు:

"అందుకే ఇల్లు కట్టి చూడమన్నారు."

నవ్వేను.

"నీ మనసేం బాగాలేనట్టుంది."

అవునండీ. ఇంటి లెక్కలా?"

"ఆ. నేనే రాళ్లు మోసి కట్టుకుంటే నయం. ఆ. ఆ కార్యక్రమాలన్నీ అక్కడే చేస్తారా, ఇక్కడా?"

"ఇంకా ఏవీ తెలీదండి."

"పోనీ ఫోన్ చెయ్యక పోయావా? "ప్రిన్సిపాల్నడుగు."

"నిజవే. మధ్యాన్నం అడుగుతాను."

"కాల్ బుక్ చెయ్యి. అయినా ఫోన్ చేస్తే ఏడుస్తాడేం బాసు?

నవ్వేను.

"నిజం. కొంతమంది కయితే ఏడుపు రాదు. అందరికీ ఒకేలా ఉండాలి. అవునా? నిన్న ఎల్.ఐ.సి.కి ఫోన్ చేశాను. ఏవీ అన్లేదనుకో మొహం చూస్తే తెలీదూ? నువ్వడుగు ఏవంటాడో."

"ఏవిటో సార్. ఆమె గురించి ఆలోచిస్తే మాత్రం, భరించ లేకుండా ఉన్నాను, చాలా అభిమానంగా ఉండే వారండి."

"ఆదేనయ్యా ముందు ఫోన్ చెయ్యి. మన అసోసియేషన్‌లో ఈ ఫోన్ గురించి అడుగుదామనుకుంటున్నా నయ్యా. ఏవంటావు?"

"హల్లో". స్టాఫ్ రూం ఓ మూల నుంచి అరిచాడు సాయిమూర్తి.

"ఇలారా". లెక్కలు చూసుకుంటూ జవాబిచ్చాడు ఆచారి.

"అలా అరుస్తావేం?"

"ఏవిటి సార్ సంగతులు."

"ఆ, మనవాడి క్లోజ్ ఫ్రెండొకాయన పోయారు."

"అరె. సారీ సార్. ఎక్కడ?"

"వైజాగ్‌లో"

"పెద్దాయనా?"

"కాదు. గుండెపోటుట. అవునుగానీ నిన్న సాయంకాలం ఒస్తానని రాలేదేం?"

"సారీ. నేనూ మా ఆవిడా బజారుకెళ్లేం."

"సిగ్గులే?"

"సర్వీసులో ఉన్నారా సార్, ఆయన?"

"ఆ. ఇంకా అయిదారేళ్లుంది."

"ఇదో, మర్చిపోయాను. సెంట్రల్లో వాలెంటరీ రిటైర్మెంటు రూల్సేవిటి?"

"మూడేళ్లు ముందుగదూ?"

"నేనూ అదే అన్నాలే. మన వాణ్ని కూడా త్వరగా ఇల్లు కట్టమని చెప్తున్నా."

"ఇంటికీ, ఉంచుకున్నదానికీ ఎంతపెట్టినా చాలదంటారు."

"మొదటిది నిజం. రెండోది నీకు తెలియాలి."

ముగ్గురం నవ్వేశాం. వాళ్లిద్దరూ వెళ్లిపోయారు. దూరంగా కూచున్న రుక్మిణిగారు ఒచ్చేరు.

"ఎవరూ, పోయారంటున్నారు?"

"వీరి బంధువులు, కృష్ణమూర్తిగారని."

"అయ్యో, ఎంత వయసు?"

"యాభై దాటేయి. వీరి అమ్మాయికాలెలా ఉంది?"

"బాగానే ఉంది. అందుకే ఒచ్చేశాను. ఊ. జబ్బేవేనా చేసిందా?"

"హార్ట్ ఎటాక్."

"ప్చ. ఈ రోజుల్లో అందరికీ అదే. మా బావగారొకాయన నిరుడీ రోజుల్లో అలాగే. ఏవిటో. ఈ ఊరేనా?"

"ఆ.... లంచ్‌కి వెళ్తున్నారా?"

"లేదు. డబ్బా ఉందిగా. ఉ అవిణ్ని తల్చుకునే మనం బాధపడాలి."

"అవును. మా ఆవిడా అదే బాధపడుతోంది."

"ప్చ్. ఏవిటోనండీ ... ఎన్నిసార్లు పిలిచినా మీ ఆవిడగార్ని తీసుకురారేం? ఈసారయినా వస్తారా?"

"తప్పకుండా. ...వున్నాదేలెండి. ఆవిడిది కాదు."

"ఊ....ఏవిటోనండీ ఈ వార్తలు విన్నప్పుడల్లా మనసంతా చెడిపోతుంది. రాజా, ఇలారా, ప్రిన్సిపాలుగారు ఏం చేస్తున్నారో చూడు. నిద్రపోతుంటే లేపకు పాపం."

"అన్యాయం."

"పదిరోజులైందండీ రిటైరిచ్చి. ఏం చెయ్యను?"

మధ్యాహ్నం క్లాసులైపు. కుర్చీలో, ఆలోచిస్తూ అలాగే నిద్రపోయాను. భోజనం లేపేదు. ఇద్దరం ఇంటికి బయల్దేరేం.

సాయంకాలం టీ చప్పరిస్తుంటే చటుక్కున గుర్తొచ్చింది.

"ఏవిటి?"

"కాలేజీ నుంచి వైజాగు ఫోన్ చేద్దామనుకున్నాను. మర్చిపోయాను."

"అరే...మధ్యాహ్నం అంతా మనసేం బాగాలేదండీ."

"అవును. అరెరే, ఎంత పొరపాటయిపోయింది."

"సర్లెండి. మీకు ఆ పుట్టిన రోజే గుర్తుండదు. మర్చిపోయినట్టు నటిస్తారేమో మరి."

"ఛ. అలా ఎక్కువసార్లు చెయ్యలేదుగా. ఇది నిజంగా మర్చిపోయాను. వాళ్లెప్పుడొస్తారో తెలీదు. ఆ-మర్చి పోయాను...."

"మళ్లీనా?"

"అదిగాదు. ఆ రుక్మిణిగారు నిన్ను తీసుకురమ్మన్నారు."

"నే ఒద్దన్నట్టు చెప్తారేం? అవునూ, మీ బాబాయిగారు ఇక్కడ ఆగుతారా?"

"ఏమో. బహుశా టెలిగ్రాం ఇస్తారేమో."

"రాత్రికి రావొచ్చేమో."

"ప్చ్. అటువంటి మనిషిని మళ్లీ చూడం."

"మనవంటే ఎంత ప్రేమండీ ఆయనకి."

"నిజం......ఇదో ఈ సారి ఎలాగేనా రుక్మిణిగారింటికి వెళ్లాలి. లేకపోతే బాగోదు."

ఏడు దాటింది. కుర్చీలో కూచుని పుస్తకాలు తిరగేస్తున్నాను. పక్కనే టేబిల్ మీద పూల్ ఆడుతున్నార... నా వెనక టీ.వీ.("కొబ్బరి చెట్టుకు ఈ ఏడైన తెగులు కూడా........")

"హలో. ఎంతసేపయింది ఒచ్చి?" రాఘవ పక్కనే ఒచ్చి కూచున్నాడు.

"ప్చ్. కృష్ణమూర్తిగారేవిటండీ!! ఛ.ఛ మీరు మరీ అప్పులాయనకి."

"ప్చ్. అన్ని వరసల్లో పిల్చేవారు, నమ్మ బుద్ధిగావడంలేదు."

"బాగా చెప్పేరు. అటువంటి మనిషిపోతారని ఎలా అనుకుంటావండీ? పాపం, ఆయన భార్య, నిజంగా......"

"ప్చ్."

"కానీ సార్, మీరు ఏవేనా అనండి. మన పద్ధతులు మారాలండి. వితంతువును చేసే పద్ధతి ఆటవికం కన్నా అన్యాయం."

"అవును. స్త్రీలే తిరగబడాలి."

"దారుణం అండి బాబూ. ఏదో కావాలని హింస పెడుతున్నట్టు. అసలు బొట్టు ఎందుకు తీసెయ్యాలండీ?"

"నిజవే, ఇదంతా...."

"మారాలండి......రేయి రెండు టీ పట్రా."

"నాకొద్దు సార్."

"ఫరవాలేదు. వేరే సంచిలో పొయ్యండి. ఏదీ సిగరెట్టు ఇవ్వండి. ఈ మధ్య తగ్గించాల్లెండి."

"గుడ్. మీ టీ తాగి ఇంటికి కెళ్లిపోతాను."

"అప్పుడే? అవునూ- మిగతా కార్యక్రమాలన్నీ ఎక్కడ?"

"సరిగా తెలీదండి. ఇంక ఎక్కడైతేనేంలెండి."

"అదీ. అటువంటి మనిషి నిజంగా......."

"ప్చ్. వస్తానండి. ఏడున్నర అవుతోంది:"

"ఏడున్నరే! అప్పుడే? అరె, కొంచెం జరగండి. న్యూస్ విందాం."

"ఏం?"

"సెంట్రల్ మినిస్ట్రీ మార్పుల్లట. రేయి, టీ ఇక్కడెట్టి వాల్యూమ్ పెంచు."

రాత్రి అన్యమనస్కంగా భోజనం కానిచ్చాను. తిండి విషయంలో కృష్ణమూర్తిగారి సూక్తులు గుర్తొచ్చి మా ఆవిడ కళ్లలో నీళ్లు తిరిగేయి.

ఏవీ చదవ బుద్ధి పుట్టలేదు. పేజీలు తిప్పి పుస్తకం అవతల పడేసి మంచం ఎక్కేను.

"నిద్రపోలా?"

"పట్టడం లేదు."

"జరుగు. రేపు బాబాయి ఒస్తాడేమో."

"ఆయన్ని పట్టుకోడం కష్టం."

"అవును, ప్చ్. ఎప్పటి స్నేహం!"

"ఎప్పుడూ నవ్వుతూ ఉండే మనిషి..."

"జీవితం మీద నమ్మకం పోతుంది."

"ఊ."

"ఆచారిగారు ఇల్లుకడుతున్నారు."

"ఇక్కడెందుకు?"

"సొంత ఇంట్లో పోవడం మంచిదని."

"ఛ."

"అందులో కొంత నిజం ఉంది. నే కూడా అందుకే కడదామనుకుంటున్నాను."

"ఛీ పాడు మాటలు. నోటికి ఏదొస్తే అది అనడవే, ఊ?"

"లే-ల్లేదులే. ఒదులు, ఊపిరాడ్డం లేదు."

"మరి అలా అనకండేం?"

"అనను. ఒక వేళ అంటే?"

"అంటేనా......"


"అబ్బ. నీవి పళ్లా, పారలా? బుగ్గ ఊడిపోయింది."

"మంచి పనైంది."

"అలాగా, నీకూ మాటల్లో లాభం లేదు."

"ఛా.... సిగరెట్టుకంపు. ప్చ్. ఒదలండి. ప్లీజ్. కితకితలు... ఊరుకోండి. ప్లీ..... అబ్బ, పిన్ను గుచ్చుకుంటుంది. ఛీ, సిగ్గులేదే......."

"లేదు, నన్ను మాటాడించకు."



"డాక్టరుగారూ, మీకు నా ధన్యవాదాలు - మీకు ఆజన్మాంతం కృతజ్ఞుణ్ణిగా వుంటాను."

"ఎవరయ్యా నువ్వు? - నేనెప్పుడూ నీకు వైద్యం చేసినట్టు లేదే-?"

"లేదండీ. మా బాబాయికి చేసేరు - అతని ఆస్తికి నేనే వారసుణ్ణి."